## :: "శ్రీమద్రామాయణం – బా ల కా ం డ – సకలసంపత్ప్రదం" ::

### :: శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల సంకీర్తన – 04.09.2022 ::

### :: గానం : శ్రీమతి జి. లావణ్య, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ::

**01.** పల్లవి : నిండు కంతటా ఉన్నది నీ మాయ । ఉండొకరు జనులకు ఉపదేశించనేలా ॥
నిండు కంతటా ఉన్నది నీ మాయ । ఉండొకరు జనులకు ఉపదేశించనేలా ॥
॥ నిండు ॥

**02.** చరణం :
నేరకుంటే సంసారము నేరుపును నీ మాయ । చేరకుంటే కడులోను చేసుకొను నీ మాయ ।
ఊరక ఒడఁబడకుంటే ఒడఁబరచు నీ మాయ । పోరి బిడ్డలకు తండ్రి బుద్ధి చెప్ప వలెనా ॥
॥ నిండు ॥

**03.** చరణం :
నాలుకకు ఆరు రుచులు నలిఁ తెలుపు నీ మాయ । బేలుఁడై విరక్తుఁడై భిక్షమెత్తించు నీ మాయ ।
పాలుమాలే మంకునైనా పనిసేయించు నీ మాయ । రేలుఁ పగళ్లొకరు ప్రేరేఁపుచుండ వలెనా ॥
॥ నిండు ॥

**04.** చరణం :
చొక్కించి నోరుఁచేతికి సూటి చూపు నీ మాయ । పెక్కులాగుల అన్నిటాఁ పెనగించు నీ మాయ ।
వెక్కసపలమేల్మంగ విభుఁడ శ్రీ వేంకటేశ । తక్కక నీ మహిమిదే తలపించ వలెనా ॥
॥ నిండు ॥

\- \- \-